

19న వికాస కార్యాలయంలో జాబ్ మేళా

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ వికాస కార్యాలయంలో ఈ నెల 19న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెక్సా వరుణ్, ముత్తూట్ ఫిన్‌కార్ప్, ఎస్‌బిఐ కార్డ్స్ (టీమ్ లీజ్), కెఎఫ్‌సి, బ్రాండ్ బుజ్ కంపెనీ, నిట్ (ఐసిఐసిఐ బ్యాంక్) డిక్సాన్ కంపెనీల్లో పలు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పిస్తామని చెప్పారు. పై ఉద్యోగాలకు ఎస్-ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమో, డిగ్రీ, బి.టెక్ ఉత్తీర్ణులైన 30 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ 19న కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌తో హాజరవ్వాలని చెప్పారు. వివరాలకు ఫోన్ 7799376333, www.vikasajobs.comలో సంప్రదించాలన్నారు.

మోడీ కూటమిని గద్దె దించుదాం

- జిల్లాలో గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె జయప్రదం
- పలుచోట్ల కార్మికులు, రైతుల నిరసన ర్యాలీలు
- మద్దతు తెలిపిన ప్రజాసంఘాలు

గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె, ట్రాన్స్‌పోర్ట్ సమ్మె శుక్రవారం జిల్లావ్యాప్తంగా విజయవంతం అయ్యింది.

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, యంత్రాంగం

కాకినాడ కెఎస్ పిఎల్ పోర్టు వద్ద తెల్లవారుజాము 5 గంటల నుంచి పారిశ్రామిక సమ్మె మొదలయ్యింది. రూరల్‌లోని కోరమండల్, ప్యారీస్ సుగర్, శ్రీసాయి, అదానీ ఆయిల్ కంపెనీ, స్లమ్‌బ్రీజర్, జెమిని, సంతోషిమాత, లోహిత, ఎన్‌సిఎస్ కంపెనీల కార్మికులు సమ్మె చేపట్టారు. అచ్చంపేట జంక్షన్ వద్ద క్వారీ లారీ, మార్కెట్ లారీల యజమానులు, జగన్నాథపురంలో మినీ గూడ్స్ ఆటోల డ్రైవర్లు, యజమానులు, కాకినాడ ఆర్‌టిసి బస్టాండ్ వద్ద అన్ని కార్మిక సంఘాల నేతలు ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు జి.బేబిరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఎపి రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వి.రాజబాబు, ఐఎన్‌టియుసి ఎపి, తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, ఎఐసిసిటియు జిల్లా కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు, ఎఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు మాట్లాడారు. మోడీ హయాంలో రూ.12 లక్షల కోట్ల కార్పొరేట్ల రుణాలు మాఫీ చేశారని, వారు ప్రపంచ కుబేరుల్లో చేరుతుంటే, గిట్టుబాటు ధర లభించని రైతులు రుణాలు చెల్లించలేక 1.60 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. రైతాంగం పోరాట సందర్భంగా కనీస మద్దతు ధరను చట్టం చేస్తానని హామీ ఇచ్చిన మోడీ మాట తప్పి రామాలయం వెనుక దాక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. పరిశ్రమల్లో తయారయ్యే ప్రతి సరుకుకూ ఎంఆర్‌పి ఉన్నప్పుడు, రైతులు పండించే పంటలకు ఎంఎస్‌పి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. 150 మంది ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేసి హడావిడిగా హిట్ అండ్ రన్ చట్టం చేయడంలో 60 లక్షల కోట్ల రవాణా రంగాన్ని కార్పొరేట్లు చేతిలో పెట్టే ఉద్దేశమే కనపడుతుందన్నారు. తక్షణం రైతాంగ పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, కౌలు రైతులకు పంట రుణాలు, పంట నష్టపరిహారం భూ యజమానితో సంబంధం లేకుండా ఇవ్వాలని, ఏ పని చేసే కార్మికుడికైనా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని, పెట్రోలు డీజిల్ లను జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని, న్యాయ సంహిత 106 హిట్ అండ్ రన్ చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, ఆటో యూనియన్ నాయకులు వర్మ, నగర అధ్యక్షులు పలివెల వీరబాబు, భారతి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి జ్యోతి, జిల్లా కోశాధికారి రమణమ్మ, ఐఎన్టియుసి నాయకులు జగదీష్, సాయి కృష్ణసాయి, ఎఐఎఫ్టియు నాయకులు చింతాడ అర్జునరావు, వల్లూరి సత్తిబాబు, ఎఐటియుసి నాయకులు పిఎస్ నారాయణ, నగర కార్యదర్శి అన్నవరం, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాజు, ప్రసాదు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అప్పలరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి బోడకొండ, రామయ్య పాల్గొన్నారు.

కాకినాడ బాలాజీ చెరువు సెంటర్లో ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, ట్రాన్స్‌పోర్ట్ సిటీ కన్వీనర్ కె.సత్తిబాబు, టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్షుడు వాలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడారు.

కాకినాడ రూరల్ సిఐటియు కాకినాడ రూరల్ కన్వీనర్ టి.రాజా, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, సిఐటియు సీనియర్ నాయకులు చింతపల్లి అజయ్ కుమార్, మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడారు. సిఐటియు నాయకులు సత్యనారాయణ, శ్రీహరి, సత్తిబాబు, రాంబాబు, రాజు, దుర్గాప్రసాద్, శ్రీను, లోవరాజు, ఐఎఫ్‌టియు నాయకులు నరసింహ, వాసు పాల్గొన్నారు. అచ్చంపేట జంక్షన్‌లో రాస్తారోకో, ర్యాలీ నిర్వహించారు. సిఐటియు నాయకులు సత్యనారాయణ, శ్రీహరి, సత్తిబాబు, రాంబాబు, రాజు, దుర్గాప్రసాద్, శ్రీను, లోవరాజు, ఐఎఫ్టియు నాయకులు నరసింహ, వాసు, శ్రీను, కష్ణ, కామరాజు, అప్పారావు, పెంకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రపాలెం, చీడిగలో బ్యాంకులు, పోస్టు ఆఫీసు, సచివాలయాలు, ప్రభుత్వ ప్రయివేట్ విద్యాలయాలు తదితర సంస్థలు బంద్ పాటించాయి. చిట్టూరి విజయ్ కుమార్, జుత్తుగ శ్రీనివాసరావు, వాసంశెట్టి చంద్రరావు, అంకం సుబ్రహ్మణ్యం, రాజేంద్రప్రసాద్ బంద్‌కు నాయకత్వం వహించారు.

కాజులూరు అల్లూరి సీతారామరాజు బొమ్మ వద్ద నుంచి బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వరకూ ర్యాలీ నిర్వహిచారు. అనంతరం ధర్నా చేపట్టారు. ఎపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాజశేఖర్, జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నందికోళ్ల సత్తిబాబు, బిర్లా నాగేశ్వరరావు, బొండా పద్దరాజు, బొండా వెంకన్న బాబు, మారెళ్ళ నరసయ్య, పెద్దిరెడ్డి రాజు, కోన సత్యారావు, అడపా వెంకట్రావు, కురుపూడి భూచక్రం, గంజా అప్పారావు పాల్గొన్నారు

ఏలేశ్వరం సిఐటియు ఆధ్వర్యంలో లారీలు, మినీ వ్యాన్లు ఆటోలు పూర్తిగా నిలిపివేశారు. ఎర్రవరం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఏలేశ్వరంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు పాకలపాటి సోమరాజు, లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గండేటి వేణుబాబు, ఉపాధ్యక్షుడు దొండపాటి నాగేశ్వరరావు, కూసి వసంత కుమార్, వాకాడ కనకరాజు, కార్యదర్శి గొర్ల శివ, అధ్యక్షులు దేవాంగుల రాజు, షేక్ రబ్బాని, పొన్నగంటి కృష్ణ, పోలం నూకరాజు, మీసాల శీను, పి.దొంగబ్బాయి పాల్గొన్నారు.

పిఠాపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు నాయకులు కె.చిన్న, ఎపి రజక సంఘం నాయకులు కోనేటి రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమం సిపిఎం, ప్రజా, కార్మిక సంఘాల నాయకులు జి.వీరబాబు, కరణం విశ్వనాథం, కె.నాగేశ్వరరావు, డి.సత్యనారాయణ, పి.గోవిందాచారి, గోపాలకృష్ణ, సూర్యనారాయణ, మోహనాచార్యులు, కె.రమణ, అప్పారావు, సత్తిబాబు పాల్గొన్నారు. గోపాల్ బాబా ఆశ్రమం వద్ద లారీలను నిలుపుదల చేసి నిరసన తెలిపారు. వి.సత్తిబాబు, పి.కుమార్‌బాబు, ఎం.రమణ, కె.నూకరాజు పాల్గొన్నారు. పి.రాయవరం కేంద్ర పోస్టల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.సింహాచలం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రుద్రవరపు భూలోకం, ఊబా బుల్లబ్బాయి, కాలదారి రాఘవ, బత్తుల నాగరాజు, నాగేశ్వర రావు, సింహాచలం, ధర్మరాజు పాల్గొన్నారు.

తాళ్లరేవు పలు ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యాన ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం సీతారామపురం గుడ్డివాని తూము సెంటర్ వరకు ట్రాక్టర్ ర్యాలీ చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి చల్లా సంతోష్ కుమార్ మాట్లాడారు. ఉంగరాల వెంకటేశ్వరరావు, దుప్పి అదృష్టదీపుడు, నేరేడుమిల్లి త్రిమూర్తులు, విప్పర్తి శ్రీనివాసరావు, పులుపుకూర గోపాలకృష్ణ, మందనక్క తణుకు రాజు, కొమ్ముబత్తుల వెంకటరమణ, కన్నీడి వెంకటేశ్వరరావు, నేల అన్నవరం, దడాల సుబ్బరాజు పాల్గొన్నారు.



కాకినాడ రూరల్ అచ్చంపేటలో ధర్నా చేస్తున్న పలు యూనియన్ల నాయకులు

పెద్దాపురం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఆటో, లారీ, గూడ్స్, వ్యాన్ డ్రైవర్లు రాస్తారోకో చేశారు. అనంతరం ఆర్‌డిఒ జె.సీతారామారావుకు వినతి పత్రం అందజేశారు. పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. పలు యూనియన్ల నాయకులు జాలా కామరాజు, ఎస్.సింహాచలం, వై.రవి, వాసు, గౌస్, శ్రీనివాస్, కె.దుర్గాప్రసాద్, వి.విజయ్, మట్టయ్య, సురేష్ కుమార్, బల్ల అప్పలరాజు, నూకరాజు, మార్ని లోవరాజు, పెద్దింటి రాంబాబు, నేతల రమేష్, ఆకుల జానకిరామ్, అనిల్, దివిలి ఆటో యూనియన్ అధ్యక్షుడు గొందేశి భద్రరావు, పాలాని సత్తిబాబు, మాగాపు నాగు, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు గడిగట్ల సత్తిబాబు, డి.క్రాంతికుమార్, ఎస్.శ్రీనివాస్, కేదారి నాగు, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోటనందూరు సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె.పద్మ ఆధ్వర్యంలో కోటనందూరు ప్రధాన కూడలిలో రోడ్డుపై బైఠాయించారు. ప్రైవేట్ స్కూల్ బస్, ఆటో, ట్రాక్టర్ డ్రైవర్స్ వాహనాలను నిలిపివేశారు. యూనియన్ నాయకులు, ముక్కుడుపల్లి బాబురావు, రుఫీవుల్లా, స్వామి, నానాజీ, శ్రీను, గణపతి, నవనీత్, సిహెచ్.శివ, రమణ, నాయుడు, ఆర్ఆర్ సత్యనారాయణ, గణేష్, సత్తిబాబు, దుర్గా, విజయ్ ప్రసాద్, వరహాలు, మురళి రాజకుమార్ మణికంఠ ప్రజా సంఘాల నాయకులు రవణమ్మ, మరియరత్నం, దుర్గా సత్యవతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

యు.కొత్తపల్లి తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. జి.అప్పారెడ్డి, కెవివి సత్యనారాయణ, కె.నాగేశ్వరరావు, జివి.సుబ్బిరెడ్డి, సిహెచ్.సాంబశివ కుమార్, నారాయణరెడ్డి, వి.గంగాధర్, వాసు, చిన్ని, సూరిబాబు, విజయ్ పాల్గొన్నారు.

జగ్గంపేట ఐఫ్‌టియు, అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో జగ్గంపేటలోని స్టాలిన్ భవన్ వద్ద నుంచి మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద మానవహారం నిర్వహించారు. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎం.ఏసు, రైతు కూలీ సంఘం సభ్యూరాలు కె.లక్ష్మి, వెంకటరమణ, వీర్రాజు, శేషగిరిరావు, గంగ, జ్యోతి, రాఘవరెడ్డి, వీరలక్ష్మి, అన్నపూర్ణ, సురేష్, దుర్గ, కె.బాబూరావు, గోపి, కర్నాకుల రామలింగేశ్వర రావు, దుర్గారావు, బాబూరావు పాల్గొన్నారు.

పెదపూడి సిఐటియు నాయకురాలు ఎం.రాజేశ్వరి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మెయిన్ రోడ్డులో షాపులను మూయించారు. సిఐటియు మండల అధ్యక్షులు వానపల్లి శివ, ఆశా నాయకులు యు.ఉమావతి, జి.ఈశ్వరమ్మ, ఎ.కనకదుర్గ, డి.మేరీ రత్నం, జి.సత్యవతి పాల్గొన్నారు

కరప మండల కేంద్రమైన కరపలో పోస్ట్ ఆఫీస్ వద్ద ప్రజా సంఘాల నాయకురాలు సిహెచ్.రమణి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. వాసంశెట్టి అప్పారావు, మాసబోయిన ముసలయ్య, సూరంపూడి గణపతిరావు, తిరపతిరావు, ఆర్.వెంకటలక్ష్మి, వై.అనంతలక్ష్మి, జి.రత్నకుమారి, కె.కమల, సత్తిబాబు, శ్రీను, సిఐటియు నాయకులు రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.



కాజులూరులో..



తాళ్లరేవులో..



పెద్దాపురంలో..



పిఠాపురంలో..

రెండో పంటకు నీరు విడుదల చేయాలి

ప్రజాశక్తి-పిఠాపురం

నియోజవర్గంలో రెండో పంటకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంఎల్‌ఎ ఎస్వీఎస్ ఎన్ వర్మ డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం టిడిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో వర్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో నీరు లేక వరిచేలు ఎండిపోతున్నాయన్నారు. ఇరిగేషన్ అధికారులు మీటింగ్ పెట్టి రెండో పంటకు నీరు అందిస్తామని పంటలు వేసుకోవచ్చని చెప్పడంతో రైతులు ఊడ్పులు నూడ్చుకున్నారని చెప్పారు. నీరందక పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల్లో సుమారు 8 వేల ఎకరాలు ఎండిపోయినట్టు చెప్పారు. తక్షణం నీరందని గ్రామాలకు నీరు విడుదల చేసి పంటలు ఎండిపోకుండా కాపాడాలని లేని పక్షంలో ఎకరానికి రూ.30 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకాన్ని సత్వరమే పునరుద్ధరించి నీరు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బోళ్ల వెంకటరమణ చౌదరి, గంగాధర్, భాస్కరరావు, బర్ల అప్పారావు, రాజారావు, నల్లా శ్రీను, కొరుప్రోలు శ్రీను, బంగారుబాబు, కేతవరపు కృష్ణ, తిరుమలరావు, సురేష్, రమేష్ పాల్గొన్నారు.




ధర్నా చేస్తున్న టిడిపి నాయకులు

గండ్రేడులో టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-పెదపూడి

మండలంలోని గండ్రేడులో టిడిపి యువ నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జుత్తుక కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు, మహాశక్తి కార్యక్రమం లబ్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంటా రాజు, బుజ్జి, వీరేంద్ర, కర్రి శ్రీనివాస్, పిల్లి భాస్కర్, పెంకే ఏకాశి, జనసేన నేత నాగు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'





సర్టిఫికెట్ అందుకుంటున్న విద్యార్థి

రాష్ట్ర స్థాయికి 'మోహన్' విద్యార్థి ప్రాజెక్టు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

జిల్లాస్థాయి ఇన్స్పైర్ మనక్-2023 సైన్స్ ప్రదర్శనలో మోహన్ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థి సలాది ప్రజ్వల్ తయారు చేసిన ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యింది. ఉపాధ్యాయిని ఇ.కవిత పర్యవేక్షణలో ప్రజ్వల్ ఈ ప్రాజెక్టు తయారు చేశాడు. పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కరస్పాండెంట్ మోహన్‌రావు, డైరెక్టర్ వెంకటేష్, హెచ్ఎం నాగదివ్యశ్రీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థి ప్రజ్వల్, ఉపాధ్యాయిని కవితను అభినందించారు.



క్యూలైన్లలో యాత్రికుల సందోహం

బషీర్ బీబీ ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

కులమతాలకు అతీతంగా దర్శనమిచ్చే బషీర్ బీబీ (బంగారు పాప) 69వ ఉరుసు ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు కాకినాడ డిఎస్‌పి హనుమంతరావు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం హిందూ, ముస్లిం మధ్య స్నేహబంధానికి ప్రతీకగా పొన్నాడ బంగారు పాపమ్మ ఉరుసు ఉత్సవాలను స్థానిక ముజావర్లు గంధం నూరి ప్రారంభించారు. మూడు రోజులు జరగబోయే ఉత్సవాలకు నాలుగు రోజుల నుంచి దర్గా ప్రాంగణంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు గుడిసెలు వేసుకుని ఉన్నారని, వారికి అన్ని ఏర్పాట్లూ చేశామని ముజావర్లు తెలిపారు. బషీర్ బీబీని దర్శించుకునేందుకు క్యూలైన్లో బారులు తీరారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

21న మల్లాడి నాయకర్ వర్ధంతి

ప్రజాశక్తి-కాకినాడ

మహదాత మల్లాడి సత్యలింగం నాయకర్ 109వ వర్ధంతి ఫిబ్రవరి 21న నిర్వహిస్తామని ఎంఎస్ఎన్ చారిటీస్ ఛైర్మన్ మల్లాడి కార్తీక నాయకర్, అసిస్టెంట్ కమిషనర్, ఇఒ ఆర్‌వి.చందన తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 20న సాయంత్రం క్రీడావిజేతలకు, వివిధ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం, మహదాత మల్లాడి సత్యలింగం నాయకర్‌కు సాంస్కృతిక నీరాజనం, 21న ఉదయం 8 గంటలకు మల్లాడి సత్యలింగం నాయకర్ రథం కాకినాడ పురవీధులలో ఊరేగింపు, 10గంటలకు మల్లాడి సత్యలింగం నాయకర్ సంస్మరణ సభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, పురప్రజలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.అమరేశ్వర రావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎంఎస్.సుబ్రహ్మణ్యం, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం గంగాధర్ రావు, ఉపాధ్యాయులు ఎంవిఎస్.రామకృష్ణ, కేసరి శ్రీనివాసరావు, సాయి కృష్ణ, తులసి, వంశీ, రాంబాబు పాల్గొన్నారు.

ఎక్కువ మందికి ఉపాధి పని దినాలు

ప్రజాశక్తి-కాకినాడ

జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా జిల్లాలో ఎక్కువ మందికి పని దినాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ సి.ప్రవీణ్ ఆదిత్యతో కలిసి కలెక్టరేట్ నుంచి హాజరయ్యారు. రెవెన్యూ అంశాలకు సంబంధించి జగనన్న భూ హక్కు భూ రక్ష పథకం కింద చేపట్టిన మూడో దశ రీ సర్వే పనులు, ఇనాం ఎసైన్డ్ భూములు, వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల అమలు, నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, పని దినాలు, మండలాలకు తాగునీరు సరఫరా వంటి ఇతర ప్రాధాన్యత అంశాలపై సిఎం జవహర్ రెడ్డి కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఉపాధి హామీలో చేపట్టిన పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలకు సరిపడా తాగునీటి వనరులు అందుబాటులో ఉండేలా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం కింద చేపట్టిన మూడో దశ రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్వే పూర్తి చేసుకున్న గ్రామాల్లో భూ హక్కు పత్రాల పంపిణీపై అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

ప్రత్యేక స్పందన వినతులపై దృష్టి

ప్రజాశక్తి-కాకినాడ

ఎస్‌సి, ఎస్‌టి ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహిస్తున్న ప్రత్యేక స్పందన కార్యక్రమంలో అందిన వినతులను అధికారులు ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని డిఆర్‌ఒ డి.తిప్పే నాయక్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ స్పందన హాల్లో ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక స్పందన కార్యక్రమం కలెక్టరేట్ ఎఒ జిఎస్ఎస్.శ్రీనివాసు, సూపరింటెండెంట్ శ్రీనివాసరావుతో కలిసి డిఆర్‌ఒ అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై మొత్తం 18 అర్జీలు రాగా వచ్చిన వినతులను ఆయా శాఖల అధికారులకు పంపించి నిర్దిష్ట గడువులోగా పరిష్కారించ వలసిందిగా ఆదేశాలిచ్చారు.



అర్జీలను స్వీకరిస్తున్న డిఆర్‌ఒ తిప్పే నాయక్

విగ్రహాల ఏర్పాటుపై వివాదం

యు.కొత్తపల్లి : అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఏర్పాటుపై ఉప్పాడలో శుక్రవారం వివాదం చోటు చేసుకుంది. ఉప్పాడ రహదారి పక్కన దళితులు విగ్రహాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్న తరుణంలో పక్కనే ఉన్న షాపు యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు వచ్చారు. రెవెన్యూ అధికారుల వద్ద అనుమతులు తీసుకోవాలని దళితులకు సూచించారు. విగ్రహాలు ఏర్పాటు చేసే స్థలంలో ఫ్లెక్సీని తొలగించాలని ఎస్ఐ స్వామి నాయుడు సూచించారు. ఫ్లెక్సీలు తొలగించేది లేదని దళితులు చెప్పారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా అనుమతులతోనే విగ్రహాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

అర్హులందరికీ ఇంటికే సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి-గండేపల్లి

రాష్ట్రంలో అర్హులైన బడుగు బలహీన నిరుపేదల ప్రజలకు ఇంటికే సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక సిఎం జగన్మోహన్ రెడ్డి అని వైసిపి జగ్గంపేట ఇన్‌ఛార్జి తోట నరసింహం అన్నారు. శుక్రవారం మల్లేపల్లి జాతీయ రహదారి ప్రక్కన గల శుభప్రధ్ కల్యాణ మండపంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఒకపక్క సంక్షేమం మరో పక్క అభివృద్ధి రెండు కళ్లగా చేసుకుని సిఎం జగన్ పరిపాలన చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి నవరత్న పథకాలను అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి మేలు జరిగే విధంగా సిఎం పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు తోట రామ్‌జీ, ఎంపిపి చలగళ్ల దొరబాబు, వైస్ ఎంపిపి బిత్రా వెంకటలక్ష్మి రమణ, సొసైటీ అధ్యక్షులు బిత్రా గిరిబాబు, పరిమి వెంకటేశ్వరరావు, బత్తుల వీరబాబు, గొర్రెల శివ, బలిరెడ్డి శ్రీను, కె.శివ, రామకుర్తి మూర్తి, కుంచే చినబాబు, కోర్పు దుర్గాప్రసాద్, తాళ్లూరి మధు కుమార్, మద్దిపట్ల రామకృష్ణ, ఎస్ఎ.గఫూర్, పాము సూరిబాబు, పోకల సుబ్బారావు, సానిపిని తారకం, నిమ్మలపూడి శ్రీహరి, పడాల సత్యవతి పాల్గొన్నారు.



తోట నరసింహంను సత్కరిస్తున్న వైసిపి నాయకులు

నేరాలు ఘోరాలు

బాలికను వేధించిన వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

ఒక బాలికను వేధిస్తున్న కేసులో కపిలేశ్వరపురం మండలం టేకి గ్రామానికి చెందిన చొప్పల రవికుమార్ (నాని)ని శుక్రవారం అరెస్టు చేసి ఆలమూరు కోర్టుకు తరలించినట్లు అంగర ఎస్ఐ అండే పరదేశి తెలిపారు. ఈ నెల 13న బస్సులో ప్రయాణిస్తున్న బాలికను ప్రేమించడం లేదని కోపంతో కొట్టి అవమానపరిచినట్లు బాలిక తన ఫిర్యాదులో పేర్కొంది. నిందితుడికి ఆలమూరు కోర్టు జడ్జి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-కాట్రేనికోన

యానాం మద్యం ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పల్లంకుర్రు శివారు ముల్లేటి మొగ్గ గ్రామంలో ఒలేటి వీరబాబు 672 మద్యం బాటిల్స్ రవాణా చేసి అమ్మేందుకు సిద్ధపడ్డాడు పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్సై నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఎస్ఐ వి.సత్యనారాయణ మరియు సిబ్బందితో ఆకస్మికంగా దాడులు చేశారు. వీరబాబుతో అరెస్ట్ చేసి బాటిల్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యం విలువ రూ.66 వేలగా నిర్ధారించారు. వీరబాబును అరెస్ట్ చేసి అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఫోటో ఒంది వాడగలరు.

పేకాడుతున్న ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామ శివారు పేకాడుతున్న ఐదుగురిని అరెస్టు చేశామని, వారి నుంచి రూ.25వేల నగదు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా, మద్యం, ఇసుక మత్తు పదార్థాలు విక్రయించినా, బెల్ట్ షాపులు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భవన కార్మికునికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఆర్డిఓ కార్యాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న ఇంటి పైన పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికుడు చేదులూరి నాగు ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతనిని తోటి కార్మికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

భార్య మందలించడంతో భర్త అదృశ్యం

ప్రజాశక్తి - కిర్లంపూడి

భార్య మందలించడంతో భర్త అదృశ్యమైన సంఘటనపై పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. మండలంలోని వీరవరానికి చెందిన బీడీల రమణను భార్య పసుపులమ్మ మద్యం తాగి వస్తున్నాడని మందలించడంతో రాత్రి ఒంటిగంట సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తిరిగి రాకపోవడంతో పసుపులమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఉపాధ్యాయులపై ఫిర్యాదు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని గొల్లలగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తమను దూషిస్తూ కొడుతున్నారని విద్యార్థులు చేసిన ఫిర్యాదు మేరకు ఉపాధ్యాయులపై తగు చర్యలు తీసుకుంటామని డివైఇఒ ఆర్‌జెడి.రాజు తెలిపారు. శుక్రవారం గొల్లలగుంట పాఠశాలలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదుపై త్వరలోనే విచారణ చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరప ఎంఇఒ కృష్ణవేణి, జగ్గంపేట ఎంఇఒ ఆర్.స్వామి, ఉపాధ్యాయులు ఉన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

బాల్య వివాహాలు నిర్మూలన చట్టం, బాల బాలికల హక్కులు, చట్టాలపై శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. సిడిపిఒ ఎం.పూర్ణిమ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు మాట్లాడారు. బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని, రూ.లక్ష జరిమానా, రెండేళ్ల జైలు శిక్ష ఉంటుందని చెప్పారు. జిఒ ఎంఎస్ నంబర్ 31 ప్రకారం మండల స్థాయి, గ్రామ స్థాయిల్లో బాల్య వివాహ నిర్మూలనా అధికారులను నియమించినట్లు తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే వారికి తెలియజేయాలని, లేదా 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల బాలికలు వివిధ రకాల ఆరోగ్య, శారీరక, మానసిక ఇబ్బందులకు గురవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ఎపిఎం సిహెచ్.జగదీశ్వరి, ప్రాజెక్టు సూపర్వైజర్ జి.సునీత, ఎస్.అమ్మాజీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి వజ్రోత్సవాలు

ప్రజాశక్తి- సామర్లకోట

సామర్లకోట ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి వజ్రోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. రెవరెండ్ డాక్టర్ డేవిడ్ విక్టర్, బాప్టిస్ట్ థియాలాజికల్ సెమినార్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రెవరెండ్ కె.రంజిత్ కుమార్, వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇంచార్జి దవులూరి దొరబాబు, దవులూరి సుబ్బారావు, ఆవాల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు. సంఘం 60వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి నెలా అందించే విధంగా 10 మందికి వృద్ధాప్య పింఛను పథకాన్ని ప్రారభించారు. మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, సల్లూరి కల్యాణ్, నెక్కంటి సాయి ప్రసాద్, కౌన్సిర్లు పిట్టా సత్యనారాయణ, పాలిక కుసుమ చంటి బాబు, జట్ల మోహన్, చర్చి కమిటీ నాయకులు ఐఇ జీవన్ కుమార్, టి.సూర్యారావు, జి.అన్నపూర్ణ, పిట్టా సత్యనారాయణ పాల్గొన్నారు.

రత్నగిరిపై ఘనంగా రథసప్తమి

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శదేవస్థానం ఇఒ కె.రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు స్వామి వారి ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామాలయం పక్కన వార్షిక కల్యాణ వేదిక వద్ద దేవస్థానం అర్చకులు వ్రత పురోహితులు పూజలు చేశారు.

యానాం వార్తలు



నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల నాయకులు

కేంద్రం వైఖరిపై కార్మిక సంఘాల నిరసన

ప్రజాశక్తి - యానాం

దేశవ్యాప్త సమ్మె, బంద్ నేపథ్యంలో సిఐటియు ఆధ్వర్యాన యానాం రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుంచే సత్యనారాయణ, ఇళ్ల శ్రీనివాస్ మాట్లాడారు. గూడ్స్ ఆటో ఓనర్స్ అసోసియేషన్ నాయకులు ఎస్.సత్యనారాయణ, యాదల శ్రీనివాస్, టాక్సీ యూనియన్ నాయకులు పెదబాబు, వెంకట్, బాబ్జి, సత్తిబాబు, ఆర్.శ్రీనివాస్, వాసు, రైస్ మిల్స్ నాయకులు, సలాది నాగబాబు, దాసరి రాజు, ఎస్.రాంబాబు, కె.శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక కమల నెహ్రూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో యానాం సమగ్రశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు జూనియర్ కళాశాలల విద్యార్థులకు శుక్రవారం ఐ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ ప్రారంభించారు. కాకినాడ నయన ఐ కేర్ హాస్పిటల్‌కు చెందిన ఎనిమిది మంది డాక్టర్లు, సిబ్బంది పాల్గొని విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. సర్వశిక్షాభియాన్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కమిడి ప్రభాకరరావు పర్యవేక్షణలో హెచ్ఎం కెఎన్.లక్ష్మి ఆధ్వర్యంలో 480 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. వారిలో 35 మంది విద్యార్థులకు కళ్లజోళ్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లి రుద్రరామ్‌గోపాల్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చెక్కును అందిస్తున్న విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్

విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - యానాం

ఇటీవల మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వ ఉఉపాధ్యాయులు శుక్రవారం ఆర్థిక సాయం చేశారు.కొద్దిరోజుల క్రితం శ్రీకష్ణదేవరాయ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల విద్యార్థి సూరిమిల్లి సాయి రోహిత్ బాలయోగి క్రీడా మైదానంలో ఇండోర్ స్టేడియం వద్ద ఉన్న స్విమ్మింగ్ పూల్‌లో స్నానానికి దిగి నీటిలో మునిగి చనిపోయాడు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఉపాధ్యాయులు, రూ.లక్షా 68 వేలు సేకరించి విద్యాశాఖఅధికారి పంపన లక్ష్మణ్ ప్రవీణ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకష్ణదేవరాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బేతాళం బాబ్జి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

15వ రోజు జిజిహెచ్ వర్కర్స్ ఆందోళన

ప్రజాశక్తి-కాకినాడ

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ చేపట్టిన ఆందోళన శుక్రవారం 15వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సిహెచ్.విజయ్ కుమార్, మహిళా కార్మికురాలు జ్యోతి మాట్లాడుతూ 24 సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా యజమానులు చెల్లించవలసిన పిఎఫ్, ఇఎస్ఐ కూడా తమ జీతాలు నుండి కోత విధిస్తున్నారని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల జీతాలు సరిపోక కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుత జీతాలతో ఇల్లు గడవడమే కష్టంగా ఉందన్నారు. అధికారులు జోక్యం చేసుకోవాలని, లేని పక్షంలో మార్చి 1 నుండి ఎమర్జెన్సీ విభాగాలు మినహాయించి సమ్మె చేపడతామని స్పష్టం చేశారు. తొలుత ఆసుపత్రి మాతాశిశు విభాగం నుంచి ఒపి విభాగం వరకు ప్రదర్శన నిర్వహించారు. సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, యూనియన్ నాయకులు జె.శేషు, ఆర్.రమేష్, ఎస్.వాసు, చంద్రకళ, మంగతాయారు, దుర్గా ప్రసాద్, కుమారి, అరుణ, కృష్ణవేణి, బి.శ్రీకాంత్, శ్రీనివాస్, వసంత్, జనార్ధన్, కోటి, నరేంద్ర, మూర్తి, పాల్గొన్నారు.

కుయ్యేరులో ఎంపీ సుభాష్ చంద్ర బోస్ పర్యటన

ప్రజాశక్తి-కాజులూరు

రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ శుక్రవారం కుయ్యేరులో సర్పంచ్ పిల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్థానికులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్టు చెప్పారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సచివాలయాలు, వాలంటీర్లతో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సత్యనారాయణ, కాజులూరు ఉప సర్పంచ్ దండంగి చిన్నారావు, ఒంటితాడి సర్పంచ్ నెల్లి బ్రహ్మాజీ, పెదలంక సర్పంచ్ చిరవూరి పార్వతి సత్యనారాయణ, పెంకే భీమన్న ప్రసాద్, కట్ట రామ్ శేఖర్ పాల్గొన్నారు.



కుయ్యేరు గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీ చంద్రబోస్

వైద్య సేవల అభివృద్ధికి సహకరించాలి

పెద్దాపురం : ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలందరికీ వైద్య సేవలు మెరుగుపరిచేందుకు దాతలు సహాయ సహకారాలు అందించాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శుక్రవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యకుమారి అధ్యక్షతన జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎంఎల్ఎ చినరాజప్ప మాట్లాడారు. నిధుల కొరత కారణంగా ఆసుపత్రిలో కనీస మౌలిక వసతులు కల్పించలేకపోతున్నారన్నారు. ఎప్పటికప్పుడు ఆసుపత్రిలో మందులు కొరత లేకుండా డాక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి, వైద్య సదుపాయాల మెరుగుదలకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో మండల విస్తరణ అధికారి కె.రాజశేఖర్, డాక్టర్ సతీష్, డాక్టర్ శ్రీనివాస్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మామిడి ఈశ్వరరావు, చల్లా బ్రహ్మాజీరావు, తూతిక రాజు, రంధి సత్యనారాయణ, కొరుపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఉసురు పోసుకుంటున్న సిఎం

జగ్గంపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమరావతి రైతుల ఉసురు పోసుకుంటున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం ఇర్రిపాకలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధాని ఫైల్స్ సినిమాతో సిఎం జగన్ వెన్నులో వణుకు పుడుతోందన్నారు. ఒక్క సినిమాను చూసి ముఖ్యమంత్రి భయపడడం ఇదే తొలిసారి అన్నారు. సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే జగన్‌కు వచ్చిన నష్టం ఏమిటని నెహ్రూ ప్రశ్నించారు. ప్రాంతాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూసిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. నిన్నటిదాకా మూడు రాజధానులన్న వైసిపి నేతలు నేడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కావాలనడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎంటఅప్పలరాజు, కందుల చిట్టిబాబు, కొత్త కొండబాబు, కన్నబాబు, గాజిగం సత్తిబాబు, కందుల బాబ్జి, దాపర్తి సీతారామయ్య, ఉంగరాల రాము, కుంచే రామకష్ణ, కంచుమర్తి రాఘవ, ఆకుల కాశీ, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-సామర్లకోట, జగ్గంపేట

సామర్లకోట మండలంలోని పి.వేమవరంలో పలు కుటుంబాలు శుక్రవారం ఎంఎల్ఎ చినరాజప్ప సమక్షంలో టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చినరాజప్ప మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో తాను పెద్దాపురం నియోజకవర్గంలో రూ.వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని, ఆ అభివృద్ధిని చూసే రెండోసారి తనకు ప్రజలు పట్టం కట్టారన్నారు. గ్రామంలో కొండపల్లి రామకృష్ణ, తోట చంటిబాబు వినోద్ కుటుంబాల సమేతంగా టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్, మండల టిడిపి అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్ పార్టీ నాయకులు మునిరెడ్డి రాంబాబు, శ్రీరాములు, ధర్మరాజు, గొల్లపల్లి సర్వేశ్వరరావు, కుర్ర రాజు, పనసపాడు సర్పంచ్ చీకట్ల వెంకటేష్, అడ్డాల వెంకన్న బాబు, బాబ్జి, పాలకుర్తి రవి, వెన్న దివాణం, పెంకే వెంకటేష్, తోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.జగ్గంపేట మండలం సీతారాంపురం, జె.కొత్తూరు గ్రామాలకు చెందిన పలువుర టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. కొత్త కొండబాబు, ఎస్‌విఎస్.అప్పలరాజు, చల్లా రామ్మూర్తి, చింతల తాటబ్బాయి, దంట పెద్దకాపు, పైదిపాల సూరిబాబు, నకిరెడ్డి సర్వవతి పాల్గొన్నారు.



సామర్లకోట సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చినరాజప్ప

వైసిపిలో 50 కుటుంబాల చేరిక

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 26 వ వార్డు పరిధిలోని పలు వీధులకు చెందిన 50 కుటుంబాల వారు వైసిపిలో చేరారు. శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు సమక్షంలో వైసిపిలో చేరారు. చేరిన వారిలో కొండక సత్యనారాయణ, తారు చంద్రరావు, గంటా వీరబాబు, సిమ్మ వీరబాబు, కొండపల్లి మల్లిబాబు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, మోరంపూడి రంగా, మేడిశెట్టి భద్రం, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, వీవర్స్ కోపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పన వీర్రాజు, ఆవాల లక్ష్మీనారాయణ, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాండవుల మెట్టపై అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

రథసప్తమి సందర్భంగా స్థానిక పాండవుల మెట్టపై ఉన్న సూర్య దేవాలయం వద్ద శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మహా అన్నదానం నిర్వహించారు. సమితి సభ్యులు మేడపాటి భాస్కర చంద్రారెడ్డి సౌజన్యంతో జరిగిన ఈ అన్నదానంలో వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, దవులూరి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, తోటకూర గంగాధర్, జి.ప్రకాశరావు, పప్పల శ్రీనివాస్, పి.గంగాధర్, బిక్కిన రామకృష్ణ, సత్యనారాయణ, గోవిందు, అనుముల సత్యనారాయణ, తోటకూర దుర్గా లక్ష్మీ, పి.నాగదేవి, జ్యోతి పాల్గొన్నారు.

రైల్వే ఇన్‌స్పెక్టర్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి-సామర్లకోట

సామర్లకోట రైల్వే స్టేషన్‌లో చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ కె.కిషోర్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు బదిలీ అయిన సందర్భంగా స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఆయన స్థానంలో విజయవాడ నుంచి సామర్లకోట రైల్వే స్టేషన్‌కు బదిలీ అయిన కల్యాణి బాధ్యతలు స్వీకరించారు. వారికి రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ స్వాగతం పలికారు.

245 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి - పెద్దాపురం

వడ్లమూరులో శుక్రవారం నిర్వహించిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 245 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ విజయ శేఖర్, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ అనూష, డాక్టర్ శ్రీసాత్యలక్ష్మి, డాక్టర్ మాధురి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కంటే వీరరాఘవరావు, పంచాయతీ కార్యదర్శి కళ, విఆర్ఒ లక్ష్మయ్య, వంశీ, మూర్తి, ఎఎన్ఎం లోవమణి తదితరులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లపైనే ద్వారంపూడి ఆధారం

కాకినాడ : వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యక్తం అవుతున్న ప్రజా వ్యతిరేకతతో జగన్ ప్రభుత్వం దొంగ ఓట్లపై ఆధార పడుతోందని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ కొండబాబు ఆరోపించారు. కాకినాడ సిటీ నియోజవర్గానికి సంబంధించి ఓటర్ ముసాయిదా జాబితాలో చేర్చిన దొంగ ఓట్లపైకొండబాబు శుక్రవారం కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కొండబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సాగిస్తున్న అరాచక విధ్వంసక పాలనపై ప్రజలలో ఏర్పడిన ప్రజా వ్యతిరేకతతో రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం దొంగ ఓట్లపై ఆధారపడుతోందన్నారు. ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి భారీగా దొంగ ఓట్లు చేర్పించి, టిడిపి సానుభూతిపరులు ఓట్లను తొలగించారని, దీనిపై ఆరు నెలలుగా పలుమార్లు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ జాబితాపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, గుమ్మళ్ల వెంకటేశ్వరరావు, బొల్లోజి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.



అన్నదానంలో పాల్గొన్న సత్యప్రభ

5000 మందికి అన్నదానం

ప్రజాశక్తి- రౌతులపూడి

బలరామపురం పాదాలమ్మ తల్లి 8వ వార్షికోత్సవం సందర్భంగా వారం రోజులపాటు ఉత్సావాలు నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా 5000 మంది యాత్రికులకు భారీ అన్నదానం నిర్వహించారు. టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరుపుల సత్యప్రభ అన్నదారంలో పాల్గొన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, ఎంపిటిసి సోమరౌతు రవి, సర్పంచ్ పైల సీత, టిడిపి నాయకులు పైల నాయుడు. మాజీ సర్పంచ్ పైడ్రాజు, నాగేశ్వరరావు, కాకి సీతారామస్వామి, కోటిపల్లి నాగు ఉన్నారు.